క్లుప్తంగా

విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే పొలంబాట



డిచ్‌పల్లి: అన్నదాతల విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే పొలంబాట కార్యక్రమం చేపట్టినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. ఈమేరకు మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లిలో బుధవారం ఏఈ సాయిలు ఆధ్వర్యంలో రైతుల సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరించారు. పంట పొలాల వద్ద రైతుల భద్రత కోసం పలు సూచనలు, సలహాలను చేశారు. రైతులు విద్యుత్ సమస్యలను నేరుగా తమను గానీ గ్రామాల్లో ఉన్న లైన్‌మెన్‌లను సంప్రదించి పరిష్కరించుకోవాలన్నారు.

కంపోస్టు షెడ్డు పరిశీలన



జక్రాన్‌పల్లి: మండలంలోని మునిపల్లి గ్రామంలో కంపోస్ట్ షెడ్డును బుధవారం పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ పరిశీలించారు. అలాగే గ్రామంలోని డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, హరితహారం తదితర వాటిని ఆయన పరిశీలించారు. కంపోస్టు షెడ్డు నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ రికార్డులను పరిశీలించారు. డీఎల్పీవో శ్రీనివాస్, ఎంపీడీవో సతీష్ కుమార్, మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఉన్నారు.

సేవా కార్యక్రమాలు విస్తృతపర్చాలి



నిజామాబాద్ నాగారం: రోటరి క్లబ్ సభ్యులు సేవా కార్యక్రమాలను మరింత విస్తృత పర్చాలని క్లబ్ జిల్లా గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి తెలిపారు. జిల్లాలో బుధవారం ఆయన పర్యటించారు. జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. క్లబ్‌లో సభ్యత్వ నమోదు పెంచడంతో పాటు నూతన సభ్యులు నిరంతరాయంగా చురుకుగా ఉంటూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలన్నారు. ఉత్తమ సేవా కార్యక్రమాలు చేపడుతున్న రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ప్రతినిధులను అభినందించారు. ఆకుల అశోక్, గట్టు జ్ఞానప్రకాష్, పద్మ శ్రీనివాస్, రాచకొండ గౌరీ శంకర్ పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ స్వర్ణోత్సవాలను జయప్రదం చేయాలి

తెయూ(డిచ్‌పల్లి): ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో అక్టోబర్ 24న జరిగే పీడీఎస్‌యూ స్వర్ణోత్సవ సభలను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ నాయకుడు రవీందర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం తెయూ బాయ్స్ హాస్టల్ వద్ద సభ పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు రాకేష్, పాండు, నిరాజ్, రాము, సాయి, మహేష్, వికాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



మోపాల్: మండలకేంద్రంలో బుధవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా నాడాపురం గణేష్, ఆర్థిక కార్యదర్శిగా గంగయ్య, మహిళా కార్యదర్శిగా వంగల అరుణ, మండల మహిళా కన్వీనర్‌గా చెన్న రమ్యను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణవేణి, బద్రినాథ్ కార్యవర్గాన్ని సన్మానించి, అభినందనలు తెలియజేశారు.

వరి పొలాల పరిశీలన



మోపాల్: మండలంలోని చిన్నాపూర్, కాస్‌బాగ్ తండా గ్రామాల్లో బుధవారం వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శరత్, భావన వరి పొలాలను పరిశీలించారు. ప్రస్తుతం వరిలో బ్యాక్టీరియా ఎండాకు తెగులు కన్పిస్తుందని వారు తెలిపారు. ఆకుల కొనల నుంచి అంచుల వెంబడి ఎండిపోవడం ఈ తెగులు ప్రధాన లక్షణమని పేర్కొన్నారు. అలాగే చెట్ల నీడన లక్షణాలు మొదటగా గమనించవచ్చని, ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడం, ఉష్ణోగ్రతలు ఎక్కువ, తక్కువ కావడం వల్లే ఈ తెగుళ్లు ఆశిస్తాయన్నారు. నివారణకు ప్లాంటోమైసిన్ 0.4 గ్రాములు లేదా, అగ్రిమైసిన్ నాలుగు గ్రాముల మిశ్రమాన్ని లీటర్ నీటిలో వారం రోజుల్లో రెండుసార్లు పిచికారీ చేయాలని వారు సూచించారు. అప్పుడే తెగులు బారి నుంచి పంటను కాపాడుకోవచ్చన్నారు. వారి వెంట రైతులు ఉన్నారు.

మహనీయుడు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి
- ఘనంగా దీన్‌దయాళ్ జయంతి



నగరంలో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్: చిట్టచివరి వ్యక్తికి కూడా అభివృద్ధి ఫలాలు అందాలని పరితపించిన మహనీయుడు పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి పేర్కొన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం దీన్‌దయాళ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి దినేష్ కులాచారి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దినేష్ మాట్లాడుతూ.. దీన్‌దయాల్ జీవితమంతా ఆర్‌ఎస్‌ఎస్, జనసంఘ్‌తో ముడిపడిందన్నారు. ఏకాత్మతా మానవతావాదాన్ని ప్రవచించి, దేశం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన గొప్ప వ్యక్తి దీన్‌దయాళ్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందు కు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, స్వామి, నారాయణ యాదవ్, కిషన్, మల్లేష్, కిషోర్, జశ్వంత్, పవన్, వేణు, నరేష్ పాల్గొన్నారు.

లక్ష్యానికి మించి సభ్యత్వ నమోదు చేయాలి

డిచ్‌పల్లి: బీజేపీ సభ్యత్వ నమోదులో అందరూ భాగస్వాములు కావాలని, లక్ష్యానికి మించి సభ్యత్వాలు నమోదు చేయాలని బీజేపీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ జీ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి ఆధ్వర్యంలో చేపట్టిన మెగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పండిత్ దీన్‌దయాళ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తర్వాత ఇంటింటికి తిరిగి మొబైల్ యాప్‌లో ఆన్‌లైన్ సభ్యత్వ నమోదు నిర్వహించారు. సతీష్‌రెడ్డి, పద్మారెడ్డి, రవీందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కులాచారి సతీష్‌రావు, సురేష్, వినోద్, గంగారెడ్డి, రాజన్న, లక్ష్మణ్, అబ్బులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన బీజేపీ నేతలు

మోపాల్: నగరశివారులోని బోర్గాం(పి) పరిధిలోగల కళాభారతి ఆవరణలో బీజేపీ నాయకులు బుధవారం పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులు మొక్కలు నాటారు. నాయకులు దండు శ్రీకాంత్, నరేష్, చిలుక సాయిలు, జలంధర్, అంబలాల్, శివయ్య, ధర్సింగ్, తలారి నారాయణ పాల్గొన్నారు.



డిచ్‌పల్లిలో బీజేపీ సభ్యత్వ నమోదు చేయిస్తున్న చంద్రశేఖర్ జీ, దినేష్ కులాచారి, పార్టీ నేతలు

అకౌంట్స్ పరిజ్ఞానం పెంపొందించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న రిజిస్ట్రార్ యాదగిరి

తెయూ(డిచ్‌పల్లి): మారుతున్న కాలానికి అనుగుణంగా కామర్స్ బోధించే అధ్యాపకులు అకౌంట్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ యాదగిరి పేర్కొన్నారు. తెలంగాణ యూనివర్సిటీ కామర్స్ విభాగం, టాలీ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూరు సంయుక్తంగా తెయూలో బుధవారం 'క్లిక్-లెర్న్ టీచ్-ప్రైమ్' ఒక రోజు వర్క్‌షాప్ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి రిజిస్ట్రార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. వర్తమాన కాలంలో అక్కౌంట్స్‌లో ప్రతి ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అధ్యయనం కొనసాగించాలని తెలిపారు. టాలీ అప్‌లోడ్, జీఎస్టీ ఫైలింగ్ విధానం, కంపెనీలకు అవసరమైన డాష్‌బోర్డు రూపకల్పనలపై శిక్షణ ఇచ్చారు. వర్క్‌షాప్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాంబాబు గోపిశెట్టి, మల్లేషంగుప్తా, జగదీశ్వర్, వర్సిటీ ప్రిన్సిపాల్ ఆరతి, కన్వీనర్లు శ్రీనివాస్, శ్వేత, గంగాధర్ ఉన్నారు.

నూతన సిలబస్‌పై అవగాహన

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ కళాశాలల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి నూతన సిలబస్ అమలు చేయనున్న సందర్భంగా బుధవారం అకడమిక్ ఆడిట్ సెల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన రిజిస్ట్రార్ యాదగిరి మాట్లాడుతూ.. నూతన జాతీయ విద్యావిధానం పాలసీ-2020 ప్రకారం రూపొందించిన సిలబస్ భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. అనంతరం తెయూ ఎడ్యుకేషన్ బీవోఎస్ ఛైర్మన్ శంకర్, వేద ప్రకాష్‌లు నూతన సిలబస్‌పై అవగాహన కల్పించారు. ప్రోగ్రాం డైరెక్టర్ ఘంటా చంద్రశేఖర్, కంట్రోలర్ అరుణ, అతిక్ సుల్తాన్ ఘోరీ, సాయిలు దితరులు పాల్గొన్నారు.

వికలాంగ విద్యార్థులకు మరింత శిక్షణ ఇవ్వాలి



నిజామాబాద్ నాగారం: వికలాంగ విద్యార్థులు ఏ రంగాల్లో రాణిస్తున్నారో ఆ రంగంలో మరింత శిక్షణ అందిస్తే వికలాంగాన్ని సైతం జయిస్తారని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి అన్నారు. నగరంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో బుధవారం పండిత్ దీన్‌దయాల్ జయంతి నిర్వహించారు. వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. అధికారులు విజయభాస్కర్, అనుష్క, నిఖిత, సిద్ధయ్య, శ్యాంసుందర్‌లడ్డా, జ్యోతి పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించాలి



సుభాష్‌నగర్: విద్యుత్ సంస్థ కార్మికులు, సిబ్బంది వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని వరంగల్ (ఆపరేషన్స్) సీఈ అశోక్ సూచించారు. బుధవారం నగరంలోని పవర్ హౌజ్‌లోగల మీటింగ్ హాల్‌లో ఎస్‌పీఎం షెడ్‌లలో పని చేసే స్కిల్ సిబ్బందికి శిక్షణ, అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ముఖ్య అతిథిగా హాజరైన అశోక్ స్కిల్ సిబ్బందికి శిక్షణనిచ్చారు. డీటీఆర్‌ల మరమ్మతులు, నాణ్యత, పనిలో నైపుణ్యం పెంపొందించడం కోసం శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని ఎస్ఈ రవీందర్ అన్నారు. డీఈ రమేష్, పీవీ రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

పదోన్నతులు కల్పించాలి

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో 2014లో నియామకం పొందిన అధ్యాపకులకు రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులను అమలు పరుస్తూ పదోన్నతులు కల్పించాలని తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు (టూటా) డిమాండ్ చేశారు. తెయూలో బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం రిజిస్ట్రార్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. టూటా ప్రతినిధులు పున్నయ్య, మోహన్‌బాబు, నాగరాజు, సత్యనారాయణరెడ్డి, రాజేశ్వరి, బాలకిషన్, నీలిమ పాల్గొన్నారు.

నియామకాలు చేపట్టాలి

ఇందల్వాయి: 61ఏళ్లు నిండిన వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించాలని ఇందల్వాయి మండల వీఆర్‌ఏలు కోరారు. ఈమేరకు వారు బుధవారం తహసీల్దార్ వెంకట్‌రావ్‌కి వినతిపత్రం అందించారు. బాల గంగాధర్, రాము, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు



నిజామాబాద్ సిటీ: నగరంలో రాత్రిపూట మాత్రమే వెలగాల్సిన వీధిలైట్లు రోజంతా వెలుగుతూనే ఉన్నాయి. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అనవసర విద్యుత్ వినియోగం వల్ల మున్సిపల్‌కు అదనపు ఆర్థిక భారం కానుంది. గాయత్రినగర్‌లోని వెంకటేశ్వర కల్యాణమండపం నుంచి భీమరాయ గుడి వరకు ఉన్న విద్యుత్ లైట్ల స్తంభాలకు నిరంతరం కరెంట్ సరఫరా జరుగుతోంది. సమయం ప్రకారం వీధి లైట్లను లైన్‌మెన్‌లు ఆర్పడం లేదు. దీంతో లైట్లు ఉదయం పూట కూడా వెలుగుతూనే ఉన్నాయి. దీంతో విద్యుత్ వృథా అవుతోందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా సిబ్బంది స్పందించడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి వీధి దీపాలను సమయానుసారం వెలిగేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

సంక్షిప్తం

ఐసీడీఎస్ అధికారులకు శిశువు అప్పగింత

నిజామాబాద్ నాగారం: నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మతిస్థిమితం లేని ఓ యువతి ఇటీవల శిశువుకు జన్మనిచ్చింది. ఆ శిశువును చెత్తకుండీలో పడేయడానికి వెళుతున్న సందర్భంలో సిబ్బంది గమనించి, జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమరాజ్‌కు తెలియజేశారు. వెంటనే ఆమె ఐసీడీఎస్ అధికారులను పిలిపించి శిశువును అప్పగించారు.

వారోత్సవాలను జయప్రదం చేయాలి

నిజామాబాద్‌నాగారం: అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా గురువారం నుంచి నిర్వహించే వారోత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి రసూల్‌బీ తెలిపారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో బుధవారం జిల్లాస్థాయి సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వారోత్సవ కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. రాజేశ్వర్, భూమారెడ్డి, రాం మోహన్‌రావు, అంజనేయులు, తదితరులున్నారు.

రేపు నెట్‌బాల్ లీగ్‌కమ్ నాకౌట్ టోర్నీ

నిజామాబాద్‌నాగారం: జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మిట్టపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో సబ్‌జూనియర్ బాలబాలికలకు లీగ్ కమ్ నాకౌట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి రమేష్ ప్రకటనలో తెలిపారు. పోటీలకు 25-12-2008 తర్వాత పుట్టినవారు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 94400 07004 సంప్రదించాలన్నారు.

ట్రాఫిక్‌పై అవగాహన

నిజామాబాద్‌నాగారం: నాగారంలోని రాజారం స్టేడియంలో ఎన్‌సీసీ క్యాడెట్లకు బుధవారం 12వ బెటాలియన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రాఫిక్ కానిస్టేబుల్ శివప్రసాద్ ట్రాఫిక్ నియమ, నిబంధనలపై అవగాహన కల్పించారు.

మంచి నీటి సహాయకులకు శిక్షణ

నిజామాబాద్‌నాగారం: మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో మంచినీటి సరఫరాకు సంబంధించిన నాలుగు అంశాలపై గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయని శాఖ ఈఈ రాకేష్ తెలిపారు. జిల్లాకేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో కోటగిరి, సిరికొండ, నందిపేట, భీంగల్ మండలాల్లో ఇప్పటికే శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో అక్టోబర్ 23వరకు శిక్షణ తరగతులు కొనసాగేలా ప్రణాళిక రూపొందించామన్నారు.

ఎస్పీ బాలుకు ఘన నివాళి

నిజామాబాద్ రూరల్: నగరంలోని కళాసంస్థ స్వర సౌరభం ఆధ్వర్యంలో బుధవారం గాన గంధర్వులు, పద్మభూషణ్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ బాలు పాటలను పలువురు ఆలపించి నివాళులర్పించారు. నాగరాజు, గణపతి అశోక్‌శర్మ, గాయకులు ఉన్నారు.

బాలకృష్ణుడి ఆలయంలో జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావు పూజలు



నిజామాబాద్ రూరల్: కర్ణాటకలోని బాలకృష్ణ ఆలయంను జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు బుధవారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణకు మరోమారు సీఎంగా కేసీఆర్ రావాలని, కవిత ఉన్నతపదవులు ఆదిరోహించాలని పూజలు చేసినట్లు ఆయన తెలిపారు. రాంకిషన్‌రావు, దఫేదార్ రాజు, ప్రభాకర్‌రెడ్డి, నర్సింగ్‌రావు, లక్ష్మారెడ్డి, పోతన్‌రావు, సూదం రవిచందర్, వెంకట్రావు, సురేష్, గంగాధర్ ఉన్నారు.

విద్యార్థులకు షూస్, సాక్స్ పంపిణీ

నిజామాబాద్ రూరల్: మండలంలోని మల్లారం జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులకు బుధవారం రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో షూస్, సాక్స్ పంపిణీ చేశారు. క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారును కలిసిన నాయకులు

ఖలీల్‌వాడి: ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీని బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఎరుకల గిరిజన హక్కుల పోరాట సాధన సమితి (కుర్రు) రాష్ట్ర అధ్యక్షులు కోనేరు సాయికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు.

ఏఎంసీ చైర్మన్‌కు సన్మానం

సుభాష్‌నగర్: నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ ముప్ప గంగారెడ్డిని బుధవారం మండలంలోని నాయకులు, వీడీసీ ప్రతినిధులు కలిసి సన్మానించారు. నాయకులు సతీష్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, శోభన్, అగ్గు మల్లయ్య, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

దాతకు సత్కారం

డిచ్‌పల్లి: మండలంలోని అమృతాపూర్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన దాత కూరపాటి కేశవులు, ఆయన సతీమణిని బుధవారం హెచ్‌ఎం పవన్‌కుమార్, ఉపాధ్యాయులు సన్మానించారు. ఆయన సేవలు, దాతృత్వాన్ని కొనియాడారు.

చిన్నారులకు అన్నప్రాసన

డిచ్‌పల్లి: మండలంలోని మిట్టపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత, అంగన్‌వాడీ టీచర్ శ్రీలత, విజయ, ఆశావర్కర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

విదేశీ విద్యపై అవగాహన

నిజామాబాద్‌అర్బన్: గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో బుధవారం టాస్క్ ఆధ్వర్యంలో విదేశీ విద్యపై అవగాహన సదస్సు నిర్వహించారు. సాంకేతిక విద్య, ఉపాధి అవకాశాలను తెలియజేశారు. ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి, రామకృష్ణ, వినయ్‌కుమార్, శ్రీకాంత్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు 32 మంది ఎంపిక

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో బుధవారం హెచ్‌ఆర్‌హెచ్ నెక్స్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. 64మంది విద్యార్థులు హాజరుకాగా 32 మంది ఉద్యోగం సాధించారు. కరస్పాండెంట్ సుజన్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ వెంకట్‌రెడ్డి, దత్తు, రవీందర్ రావు, కంపెనీ సీఈవో రాములు పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన

నిజామాబాద్ రూరల్: సారంగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం క్షేత్రపర్యటనలో భాగంగా దాశరథి కృష్ణమాచార్య జైలుశిక్ష అనుభవించిన 8నెంబర్ బారాక్‌ను సందర్శించారు. కవి ఘనపురం దేవేందర్, ఉపాధ్యాయులున్నారు.

గల్ఫ్ కార్మికుల సంబురాలు

సిరికొండ: గల్ఫ్ కార్మికుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం పట్ల మస్కట్ బల్దియా ఎన్‌ఆర్‌ఐలు హర్షం వ్యక్తం చేశారు. కేక్‌కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. మస్కట్‌లో ఉంటున్న గడ్కోల్ గ్రామానికి చెందిన కట్ట సంతోష్ సాక్షితో బుధవారం మాట్లాడుతూ..కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

నేటి చిత్రం..



నగరంలోని సంజీవయ్య పార్క్ వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారం

అధ్వానంగా పార్క్ పరిసరాలు

నగరంలోని ఓల్డ్ ఎన్జీవోఎస్ కాలనీలోగల సంజీవయ్య పార్క్ ముందు రోడ్డుపైనే చెత్తాచెదారం పేరుకుపోయింది. దీనికితోడూ పార్క్‌లోని చెట్లను ఇటీవల కొట్టివేయడంతో చెట్ల కొమ్మలను కూడా రోడ్డు పక్కనే వేశారు. దీంతో పార్క్ పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. రోడ్డుపై వెళ్లేవారికి దుర్వాసన వస్తుందని, అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. – సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

కార్మికులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి





మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ మకరందు.. కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నిజామాబాద్ సిటీ: పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని, వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మంద మకరందు అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్‌భవన్‌లో బుధవారం నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విధులు నిర్వహించే సిబ్బందికి హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈసందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు దుబ్బ పీహెచ్‌సీ వైద్య బృందం బీపీ, షుగర్, ఇసీజీ, కంటిచూపు తదితర పరీక్షలు చేశారు. అవసరమైనవారికి మందులు ఉచితంగా అందజేశారు. కమిషనర్ మకరందు మాట్లాడుతూ.. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాల్లో భాగంగా బల్దియా పరిధిలోని కార్మికుల కోసం హెల్త్‌చెకప్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి కార్మికుడి ఆరోగ్య వివరాలు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఉద్యోగి పేరు నమోదు చేయగానే వారి పూర్తి హెల్త్ డేటా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మరోసారి నిర్వహించే ప్రజాపాలనలో వివరాలు సేకరించి ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు నటరాజ్ గౌడ్, ప్రశాంత్, సునీల్, శ్రీకాంత్, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు సీపీ అభినందన



ట్రాఫిక్ సిబ్బందిని సన్మానిస్తున్న సీపీ కల్మేశ్వర్

ఖలీల్‌వాడి: ఎంతో సమయస్ఫూర్తితో చాకచక్యంగా విధులు నిర్వహించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ అబ్బులును బుధవారం సీపీ కల్మేశ్వర్ తన కార్యాలయంలో అభినందించారు. ఈనెల 23న కంఠేశ్వర్ బైపాస్ చౌరస్తా వద్ద రాంగ్ రూట్‌లో వెళుతున్న ఓ కారును అబ్బులు ఆపి, డ్రైవర్‌ను ప్రశ్నించారు. ఒక వ్యక్తికి ఆరోగ్యం బాగోలేదని తెలుపగా కారులోని ఆ వ్యక్తిని చూద్దామని డోర్ ఓపెన్ చేసి చూడగా అందులో కత్తులు, తల్వార్‌లు ఉన్నాయి. దీంతో డ్రైవర్ పారిపోగా, కారులో ఉన్న ఇద్దరు అనుమానితులను, కారును పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈసందర్భంగా సమయస్ఫూర్తితో విధులు నిర్వహించిన కానిస్టేబుల్ అబ్బులును సీపీ సత్కరించి, రివార్డు ఇచ్చి అభినందించారు. అదనపు డీసీపీ (అడ్మిన్) కోటేశ్వర రావు, ట్రాఫిక్ ఏసీపీ నారాయణ సిబ్బంది ఉన్నారు.

నియామకం



నిజామాబాద్ రూరల్: మండలంలోని గుండారం గ్రామానికి చెందిన ఒంటెల శంకర్‌రెడ్డి బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఈమేరకు బుధవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో ఆయనకు జిల్లా బీజేపీ అధ్యక్షుడు కులచారి దినేష్ నియామకపత్రం అందజేశారు. పార్టీ అగ్ర నాయకులకు, ఎంపీ అర్వింద్, జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	210
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	77,300	వెండి (కిలో)	94,000
22 క్యారెట్స్	71,317	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	45	70	గాజరుగడ్డ	50	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	25	50
జీరకాయ	60	90	దోసకాయ	40	60
దొండ	40	60	ఆలుగడ్డ	40	60
జిర్కెను	60	90	గోబిగడ్డ	25	40
కాకరకాయ	40	80	గోబిపువ్వు	60	80
వంకాయ	40	60	బీట్‌రూట్	45	75
పాలకూర	60	100	కరివేపాకు	50	75
మెంతికూర	90	140	చామగడ్డ	50	75
కొత్తిమీర	60	90	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా పిషియన్)

స్క్రీన్-1	35: చిన్నకథ కాదు (తెలుగు)-4.30, మత్తు వదలరా(తెలుగు)- 7.20 10.25
స్క్రీన్-2	సరిపోదా శనివారం (తెలుగు) - 1.30 7.25
స్క్రీన్-3	ట్రాన్స్‌ఫార్మర్స్ (ఇంగ్లిష్ 3డీ) - 11.00, 4.40, 10.35, ప్రేమనగర్ (తెలుగు) - 7.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఫైలం పిలగా(తెలుగు)-1.15, మత్తు వదలరా-2-4.00,7.00, 10.00
స్క్రీన్-2	ట్రాన్స్‌ఫార్మర్స్ వన్(3డీ ఇంగ్లిష్) - 11.00, 4.35, యుద్ధ (హిందీ) - 1.30, 7.05 స్త్రీ - 2 (హిందీ) - 10.10
స్క్రీన్-3	35 : మత్తువదలరా-2 -1.15, సరిపోదా శనివారం - 4.15 10.30, తుంబడ్ (హిందీ) - 7.50
స్క్రీన్-4	చిట్లెట్స్ (తెలుగు)-9.55, తుంబడ్(హిందీ) - 12.35, యుద్ధ(హిందీ)-3.15, ప్రేమాభిషేకం-6.20, ప్రేమనగర్(తెలుగు)-10.10
లలితామహల్	సరిపోదా శనివారం (తెలుగు)
దేవి	మత్తువదలరా-2 (తెలుగు)
నటరాజ్	యుద్ధ (హిందీ)
విజయ్	ఎ.ఆర్.ఎం 3డీ (తెలుగు)

బాధ్యతల స్వీకరణ

సాక్షి నెట్‌వర్క్: జిల్లాలోని వివిధ మండలాలకు ఎంఈవోలను ఇటీవల ఉన్నతాధికారులు నియమించారు. ఈమేరకు బుధవారం ఆయా మండలాల్లో అధికారులు బాధ్యతలు స్వీకరించారు. మోపాల్ ఎంఈవోగా గేమ్‌సింగ్,డిచ్‌పల్లిలో శ్రీనివాస్‌రెడ్డి, సిరికొండలో రాములు, నిజామాబాద్ సౌత్, నార్త్‌లో సాయిరెడ్డి, వెంకట్ నారాయణ గౌడ్ ఎంఈవో బాధ్యతలు స్వీకరించారు.